అసిస్టెంట్ లైన్‌మెన్‌కు ఘన సన్మానం

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

జగిత్యాల రూరల్, ఆగస్టు19: జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లిలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేసిన శ్రీరాముల శ్రీనివాస్‌కు ఎల్ఎంగా ఉద్యోన్నతి పొందాడు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నాయకులు శాలువాలతో సన్మానించారు. ఇందులో జగిత్యాల సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, డెయిరీ చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు రాంమోహన్‌రెడ్డి, శేఖర్, ప్రకాశ్, ప్రమోద్, రాజేశం, రవి ఉన్నారు.

తాండ్రాల ఊర చెరువులో గుర్తుతెలియని శవం

కథలాపూర్, ఆగస్టు 19: మండలంలోని తాండ్రాల శివారులోని ఊర చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని గుర్తించినట్లు నవీన్‌కుమార్ సోమవారం తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్ఐ చెరువువద్దకు చేరుకొని మృతదేహాన్ని వెలికితీయించారు. మృతుడికి 45 – 50 వయస్సు ఉంటుందన్నారు. మృత దేహాన్ని కోరుట్ల ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు. మృతుడి వివరాలు తెలిస్తే కథలాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

న్యాయవాదుల నిరసన

మెట్‌పల్లి, ఆగస్టు 19 : హైదరాబాద్‌లో న్యాయవాదిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ తెలంగాణ అడ్వొకేట్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మెట్‌పల్లి కోర్టులో సోమవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇక్కడ న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి సభ్యులు, తదితరులు ఉన్నారు.

పారిశుధ్య చర్యలు

మెట్‌పల్లి, ఆగస్టు 19: మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు మెట్‌పల్లిలో అధికారులు సోమవారం ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. వెల్లుల్ల రోడ్డులో నిలిచిన వరదనీటిని తొలగించారు. పలుచోట్ల డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించారు. ఇక్కడ మున్సిపల్ సిబ్బంది ముజీబ్, విష్ణు, నిజాం, అశోక్ ఉన్నారు.

వెల్లుల్లలో నిర్మిస్తున్న మురుగు కాలువ

ప్రజావాణి అర్జీలను పరిష్కరించండి

జగిత్యాల, ఆగస్టు 19: ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ పీ రాంబాబుతో కలిసి ప్రజావాణి నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ఎంతో వ్యయప్రయాసకొనర్చి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. వెంటనే పరిశీలించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. కాగా నేటి ప్రజావాణికి 9 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, కలెక్టరేట్ ఏవో హన్మంతారావు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ పౌర్ణమి సందడి

సారంగాపూర్: పెంబట్ల దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సారంగాపూర్, అగస్టు19: సారంగాపూర్, బీ ర్‌పూర్ మండలంలోని ఆయా ఆలయాల్లో సోమవారం శ్రావణ సందడి కనిపించింది. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పెంబట్ల దుబ్బ రాజేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. భక్తులు కోడె మొక్కులు, గదాశూలం, బెల్లం మొక్కులు, కుంపటి, అన్నపూజలు, అభిషేకాలు, తదితర మొక్కులు చెల్లించుకున్నారు. బీర్‌పూర్ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ఆవరణలోని శివాలయంలో శివుడికి ప్రత్యేకాభిషేకాలు చేశారు. రేచపల్లి శ్రీజగన్నాథ స్వామి, తుంగూర్ వేణుగోపాల స్వామి తదితర ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.

కొడిమ్యాల, ఆగస్టు 19: శ్రావణ పౌర్ణమి సందర్భంగా కొడిమ్యాల శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ పూజారి నాగరాజు రమేశ్ సమక్షంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఎడ్మల రాంరెడ్డి–శ్యామల కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

శివమార్కండేయస్వామి శోభాయాత్ర

కోరుట్ల, ఆగస్టు 19: పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి సందర్భంగా సోమవారం శివ మార్కండేయ స్వామి శోభాయాత్రను కనుల పండువగా నిర్వహించారు. అలంకరించిన వాహనంపై స్వామివారి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి ప్రధాన వీధులగుండా ఊరేగించారు. స్వామివారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం మార్కండేయ కోటి నవదుర్గ ఆలయంలో స్వామి వారికి నూతన యజ్ఞోపనీత ధారణ, ప్రత్యేక పూజలు జరిపించారు. ఇక్కడ పద్మశాలీ సంఘం ప్రతినిధులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, కటుకం వినయ్, నాగభూషణం, వెంకటస్వామి, ఆనంద్, గంగాధర్, ప్రసాద్, శ్రీధర్ ఉన్నారు.

మారుతీనగర్, ఆగస్టు 19 : పట్టణంలోని ఆయా ఆలయాల్లో సోమవారం శ్రావణ మాస పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శివభక్త మార్కండేయ మందిరంలో పద్మశాలీ సంఘ అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఆధ్వర్యంలో వేదపండితులు మఠముల సంతోష్ మార్కండేయుడికి ప్రత్యేకపూజలు, అభిషేకార్చనలు, రుద్రాభిషేకం, జంధ్య ధారణ, పల్లకి సేవ, శోభయాత్ర తదితర కార్యాక్రమాలను చేపట్టారు. త్రిశక్తి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు విధుమౌళి శర్మ లోక కల్యాణార్థం ప్రతి నెలా పౌర్ణమినాడు చండీహోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ వాసవీమాతా ఆలయంలో మహిళలు సామూహిక పూజలు, సాయి ఆలయంలో సాయినాథుడికి ప్రత్యేకపూజలు, పల్లకీ సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రక్షాబంధన్ కావడంతో ఆలయాల్లో రద్దీ కనిపించింది.

మారుతీనగర్: శివమార్కండేయుడి పల్లకీ సేవలో పాల్గొన్న పద్మశాలీ సంఘ సభ్యులు

వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి

- రోగులకు మెరుగైన సేవలందించాలి
- కలెక్టర్ సత్యప్రసాద్
- జిల్లా దవాఖానలో ఆకస్మిక తనిఖీ

జిల్లా దవాఖానలో వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 19: సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లా దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ విభాగాలను పరిశీలించారు. దవాఖానలోని స్టాక్ పొజిషన్‌ను తెలుసుకున్నారు, డెంగ్యూ, మలేరియా రోగులకు ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించాలని సూచించారు. దవాఖానకు వచ్చే రోగులకు శుభ్రమైన తాగు నీరు, ఆహారం అందిస్తున్నారా? లేదా? అనే విషయంపై ఆరా తీశారు. కేటాయించిన విధంగా వైద్యులు, సిబ్బంది విధులకు హాజరుకావాలని నిర్దేశించారు. గైర్హాజరైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొద్దీన్, ఆర్ఎంఓ తదితరులు ఉన్నారు.

మది నిండుగా రాఖీ పండుగ

జగిత్యాల రూరల్: కలెక్టర్‌కు రాఖీ కడుతున్న బాలసదన్ పిల్లలు

కథలాపూర్: విప్ ఆది శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న పార్టీ మహిళలు

జగిత్యాలటౌన్/ జగిత్యాల రూరల్/ మెట్‌పల్లి రూరల్/ మారుతీనగర్/ కోరుట్ల రూరల్/ సారంగాపూర్/ ఇబ్రహీంపట్నం/ మల్లాపూర్/కొడిమ్యాల/మేడిపల్లి/కథలాపూర్ ఆగస్టు 19:జిల్లా వ్యాప్తంగా రాఖీ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సోదర భావానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను అక్కాచెల్లెళ్లు వారి అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టి సంతోషంగా పండుగను నిర్వహించుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు.

కలెక్టర్‌కు రాఖీ కట్టిన బాలసదన్ పిల్లలు

మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ, మహిళ సాధికారత కేంద్ర బృందం వారు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం బేటీబచావో బేటీపడావో లో కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో, జిల్లా అధికారులకు బాలసదన్ పిల్లలతో రాఖీలను కటించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నరేశ్ మిషన్‌శక్తి స్కీంపై అవగాహన కల్పించారు. ఇందులో సాధికారత కేంద్రం టీమ్ కే అశ్విని, ఎఫ్ఆర్వో కొండయ్య, జిల్లా అధికారులు, సఖీ ఆఫీసు సిబ్బంది ఉన్నారు.

ఎంపీకి రాఖీ కట్టిన బోగ శ్రావణి

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ బఫ్రెయిన్ శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్ కుమార్ 24 ఏళ్ల తర్వాత స్వగ్రామంలో వేడుకలు జరుపుకున్నారు. ఆయన చెల్లె రాఖీ కట్టారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరీ పేర్కొన్నారు. మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

'ఆది'కి రాఖీ కట్టిన మహిళలు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్‌కు సోమవారం పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షురాలు పులి శిరీష రాఖీ కట్టారు. స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులి శిరీష, హరిప్రసాద్ దంపతులను ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. మేడిపల్లిలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్‌రావుకు పలువురు రాఖీ కట్టారు. మాజీ ఎంపీపీ దోనకంటి ఉమాదేవి పలువురు పార్టీ కార్యకర్తలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఇందులో రాజ రత్నాకర్‌రావు ఉన్నారు.

జగిత్యాలటౌన్: ఎంపీ అర్వింద్‌కు రాఖీ కడుతున్న భోగ శ్రావణి

మారుతీనగర్: శానిటరీ జవాన్ ముజీబ్‌కు రాఖీ కడుతున్న సునంద

కోరుట్ల:24 ఏళ్ల తర్వాత సతీశ్‌కు రాఖీ కడుతున్న సోదరిమణులు

కొవ్వొత్తులతో నివాళి

మారుతీనగర్, ఆగస్టు 19 : కోల్‌కతా ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటన నేపథ్యంలో మెట్‌పల్లి వాసవి కిరాణం జనరల్ స్టోర్ ఆసోసియేషన్, మెట్‌పల్లి డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పాతబస్టాండ్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సంతోష్, శ్రీను తదితరులు ఉన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న అసోసియేషన్ల నాయకులు

రుణమాఫీకాని రైతులు ఆందోళన చెందద్దు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి వాణి

మల్లాపూర్, ఆగస్టు 19: అన్ని అర్హతలుండి రుణమాఫీకాని రైతులు అందోళన చెందవద్దని డీఏవో వాణి అన్నారు. సోమవారం మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూడు విడుతల్లో సుమారు 16,373 మంది రైతుల ఖాతాల్లో రూ.531 కోట్ల రుణ మాఫీ సొమ్మును జమ చేసినట్లు తెలిపారు. అలాగే వివిధ కారణాలతో రుణ మాఫీ కాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అర్హులందరికీ నెలలోపు వర్తింపజేస్తామని స్పష్టంచేశారు. ఇక్కడ ఎల్‌డీఎం రాంకుమార్, ఏడీఏ లావణ్య, తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

భారీ వర్షం..లోతట్టు ప్రాంతాలు జలమయం

ప్రకాశం రోడ్డులో ఇండ్లమధ్యలో వరదనీరు

కోరుట్ల, ఆగస్టు 19: పట్టణంలో సోమవారం భారీ వర్షం కురిసింది. లోతట్టు కాలనీల్లోకి వరద నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. ప్రకాశం రోడ్డు, ఝాన్సీరోడ్డు కాలనీ, ఆదర్శనగర్, ముత్యాల వాడ, గోవిందగిరి కాలనీల్లో వరద నీరు చేరి మురుగు కాలువలపై నుంచి ప్రవహించింది. దీంతో అంతర్గత రహదారులు, ఇంటి పరసరాల్లోని ఖాళీ ప్లాట్లలో మోకాలి లోతు వరకు నీళ్లు నిలిచిపోయాయి.

కథలాపూర్, ఆగస్టు 19 : మండలంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అంబారిపేట, తుర్తి గ్రామాల మధ్య గల ఒర్రెలో వర్షపు నీరు ఉధృతంగా పారుతున్నది. రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ఒర్రె వద్ద హైలెవల్ కల్వర్ట్ నిర్మించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కోరుట్ల: దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

కోరుట్ల, ఆగస్టు 19: పట్టణంలోని కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఫొటో, వీడియోగ్రాఫర్స్ సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు.

ఇబ్రహీంపట్నం, ఆగస్టు, 19 : ఇబ్రహీంపట్నం మండలంలోని శ్రీ వెంకటేశ్వరఫంక్షన్ హాల్‌లో సోమవారం జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటోగ్రాఫర్లు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లూయిస్ డాగ్రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షు డు నేమూరి ఏసు రత్నం, బొబ్బిలి అక్షయ్, మర్రిపల్లి మురళి, బండారి రాఘవేంద్ర, క్యాతం రాజ్‌కుమార్, సురేందర్, బట్టు లింగం, దీపక్, మట్టల రాజు, రాజేశ్, శ్రీకాంత్, నరేశ్, ప్రకాశ్ ఉన్నారు.

మారుతీనగర్, ఆగస్టు 19 : మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఫొటోగ్రాఫర్లు సాంబారి శ్రీనివాస్, గుండా రాజేశ్‌ను అధ్యక్షుడు శ్రీనివాస్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ లయన్స్‌క్లబ్ ప్రతినిధులు మహాజన్ నర్సిం లు, వేణుగోపాల్, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రా వు, వెంకటేశ్వర్లు, మృత్యుంజయ్ ఉన్నారు.

వెల్గటూర్, ఆగస్టు 19: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వెల్గటూర్ ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లూయిస్ డాక్యూరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బండారి సహదేవ్, సభ్యులు తిప్పర్తి సీతయ్య, వేల్పుల రమేశ్, కుశనపల్లి రాజేందర్, వేముల ఉదయ్, సాగర్, సంపత్ రంజిత్, రాజేశ్, చందు, శ్రీకాంత్ ఉన్నారు.

వెల్గటూర్: కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నేతలు

ఘనంగా కొండగట్టు గిరి ప్రదక్షణ

మల్యాల, ఆగస్టు 19: శ్రావణ పౌర్ణమి సందర్భంగా హనుమంతుడు కొలువైన కొండగట్టు గుట్ట చుట్టూ సోమవారం గిరిప్రదక్షణ నిర్వహించారు. చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆల య పూజారి ఆత్మరాం సురేశ్ మహారాజ్ నేతృత్వంలో 17వసారి చేపట్టిన ఈ కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ప్రారంభమైన గిరిప్రదిక్షణ పాదయాత్ర ఘాట్ రోడ్ గుండా ఆలయం మీదుగా 9 కిలోమీటర్ల కొనసాగింది. ఈ సందర్భంగా ఆ త్మరాం సురేశ్ మాట్లాడుతూ కొండగట్టు అంజ న్న ఆలయం మహిమాన్వితమైనదని, ఈ కొం డచుట్టూ గిరి ప్రదక్షణ చేపట్టడం వల్ల సహజసిద్ధమైన ప్రాణవాయువు, మూలికా ఔషధాలతో మ నోల్లాసం కలుగుతుందన్నారు. కాగా, గిరిప్రదక్షణలో పాల్గొన్న భక్తులందరూ రాఖీలు ధరించారు.

కిషన్‌రావుపేటలో ..

వెల్గటూర్, జూన్ 19: మండలంలోని కిషన్‌రావుపేట లక్ష్మీనర్సింహస్వామి ఆలయం చుట్టూ పౌర్ణమి సందర్భంగా భక్తులు సోమవారం గిరి ప్రదక్షణ నిర్వహించారు. స్వామి వారి చిత్రపటాన్ని పల్లకీలో ఉంచి బాజాభజంత్రీల నడుమ ప్రదక్షణ చేశారు. అనం తరం భక్తులకు అన్నదానం చేశారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, మాజీ చైర్మన్ పూదరి రమేశ్, దాతలు గజేందర్‌రావు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

కోరుట్ల, ఆగస్టు 19: మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన పట్టణానికి చెందిన వెంకయ్యను సోమవారం కోరుట్ల, పోసానిపేటకు చెందిన పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఇక్కడ సంఘం నాయకులు క్యాతం ప్రసాద్, మల్లేశం, రాజేందర్, కృష్ణహరి, రాజగంగారాం, ఆనందం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

మంత్రికి జగిత్యాల ఎమ్మెల్యే వినతి

జగిత్యాల, ఆగస్టు 19 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సోమవారం రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి మొక్కను అందజేశారు. నియోజకవర్గంలో పాడైన, నూతన రోడ్లు, వంతెనల నిర్మాణానికి నిధులివ్వాలని విజ్ఞప్తిచేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు.

మాఫీ కానివారు దరఖాస్తు చేసుకోండి

సారంగాపూర్, అగస్టు19: రుణమాఫీ కాని రైతులు మంగళవారం సారంగాపూర్ రైతువేదికలో దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు డిసెంబర్12, 2018 నుండి డిసెంబర్9, 2023 మధ్యలో పంట రుణం తీసుకుని రేషన్‌కార్డు ఉండి, కుటుంబంలోని అందరికీ కలిపి రెండు లక్షల లోపు లోన్ మాఫీ కానివారు దరఖాస్తుకు బ్యాంక్ రుణఖాత స్టేట్‌మెంట్, లోన్ ఖాతా బుక్, పట్టాబుక్, ఆధార్‌కార్డు, రుణగ్రహీతల ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లు జతచేసి మంగళవారం ఉదయం 10గంటలకు రైతువేదికలో అందజేయాలని పేర్కొన్నారు.

గృహజ్యోతి పథకానికి..

రాయికల్, ఆగస్టు 19: ప్రజాపాలనలో గృహ జ్యోతి కింద 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు మాఫీ కోసం అర్హత కలిగిన వారు మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు రేషన్, ఆధార్ కార్డులు, కరెంట్ బిల్లును జత చేయాలని కోరారు.

రెడ్డి సంఘం కార్యవర్గం

మల్యాల, ఆగస్టు 19: మల్యాల రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లాల జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బద్దం ఎల్లారెడ్డి, కోశాధికారిగా అల్లూరి అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, సం యుక్త కార్యదర్శిగా కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బద్దం రాజేశం, సలహాదారులుగా నేరెళ్ల భూమారెడ్డి, అల్లూరి లింగారెడ్డి, సభ్యులుగా మర్రి నరసింహారెడ్డి, గడ్డం రాజిరెడ్డి, నల్ల శ్రీనివాస్‌రెడ్డి, మారు లింగారెడ్డి, నరసింహారెడ్డి ఎన్నికయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న మాజీ ఎంపీపీ ఉమాదేవి

మేడిపల్లి, ఆగస్టు 19: మండలంలోని పోరుమల్లకు చెందిన ఇందూరి నవ్యకు రూ 14, 500, గాజువేని వినోద్‌కు రూ. 60 వేలు, బీ జగదీశ్వరాచారికి రూ. 9 వేలు, కట్లకుంట కు చెందిన జీ లక్ష్మణ్‌కు రూ 60 వేలు, జీ సాంబయ్యకు రూ 60 వేలు, జీ గోపాల్‌రెడ్డికి రూ 60 వేలు సీఎంసహాయనిధి మంజూరైంది. సోమవారం వీరికి మాజీ ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నకర్‌రావు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సల్లూరి నారాయణగౌడ్, నేతలు ఏలేటి తిరుపతిరెడ్డి, మహ్మద్ అజీం, తాండ్ర మధు, గడ్డం జలంధర్, ఐలవేని సాయికుమార్, పాక ప్రవీణ్, శావనపెల్లి శేఖర్, మధు, నర్సయ్య, రాజేందర్, మధు, భాస్కర్, ప్రభు ఉన్నారు.

భీమారం మండలం పసునూర్ గ్రామానికి చెందిన పడిగెల రాజంకు మంజూరైన రూ 24 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం నాయకులు అందజేశారు. ఇక్కడ నాయకులు అదినవేని అజయ్, బాసరపు రాజం, దాసరి రాజం, అదినవేని గంగాధర్ ఉన్నారు.

ఆలయానికి విరాళం

మల్లాపూర్, ఆగస్టు 19: మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయంలో దూప దీపం ఖర్చుల కోసం మండలంలోని గొర్రెపల్లికి చెందిన గెల్లె మల్లేశ్‌యాదవ్–రజిత దంపతులు రూ. 12,192 విరాళమిచ్చారు. సోమవారం నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. ఇక్కడ సంఘం మండలాధ్యక్షుడు సంగ గంగరాజం, సభ్యులు రాజగంగారం, గంగమల్లయ్య, రెడ్డి, నర్సయ్య, రాజేందర్ ఉన్నారు.

నగదు అందజేస్తున్న దాతలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్ముబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/– నుండి 35,000/– వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/– నుండి 26,000/– వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20–40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/– + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME

★I, PEDDIREDDY SUNITHA, R/1-100/1, Kummaripalli, Raikal Mandal, Jagityal Dist., TS. Henceforth shall be known as ADLA LAVANYA, W/o. Adla Suresh.
NT-326237

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4